# సమస్యల పరిష్కారానికి చర్యలు




మంగళవారం అమావాస్య సందర్భంగా ప్రేమ్‌నగర్ గ్రీన్‌ల్యాండ్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

**● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

అంబర్‌పేట/ గోల్నాక, డిసెంబర్ 12 : స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట సీపీఎల్ రోడ్ పోలీస్ స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు ఆయన సంబంధిత అధికారులతో కలసి సమస్య తీవ్రతను పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎం విష్ణువర్ధన్, ఎగ్జిగ్యూటివ్ ఇంజినీర్ పేర్రాజు, మేనేజర్ రోహిత్, అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**అమావాస్య సందర్భంగా అన్నదానం..**

ప్రేమ్‌నగర్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ప్రేమ్‌నగర్ గ్రీన్ ల్యాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులతో కలసి ప్రారంభించారు.

అదేవిధంగా బర్కత్‌పుర ఇంపీరియల్ క్యాస్టిల్ రెసిడెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఎమెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెండోసారి భారీ మెజార్టీతో విజయం సాధించినందుకు ఎమ్మెల్యేను కలిసి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు.



అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పడిన డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## బహుముఖ ప్రజ్ఞాశాలి రామలింగారెడ్డి



సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడుతున్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ముషీరాబాద్, డిసెంబర్ 12: కవిగా విశిష్ట శైలితో పలువురి మన్ననలు పొందిన కట్టమంచి రామలింగారెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం ప్రముఖ కవి కట్టమంచి రామలింగారెడ్డి సంస్మరణ జయంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్యఅతిథిగా పాల్గొని రామలింగారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కవిగా కట్టమంచి వారిది ప్రత్యేకమైన పాత్ర అని అన్నారు. 19 యేళ్ల ప్రాయంలోనే గొప్ప రచనలు చేసి అందరి దృష్టిని ఆకర్శించారని ఆయన కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పొత్తూరి సుబ్బారావు, అంజిబాబు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



కాలేరు వీరేశం, శ్రీనివాస్‌రావు, రాజు ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి మహాపడిపూజ నెహ్రూనగర్‌లో వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమంతో ప్రారంభమై మహా పడిపూజ కార్యక్రమంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్నాక మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేశ్ హాజరై అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. గురుస్వాములు బల్లూ, శ్రీధర్, సాలేరు రాధ, శ్రావణ్‌తో పాటు కాలేరు స్వాతి, కాలేరు సబిత, స్వప్న, విట్టలేశ్, అంజన్‌ప్రణతి పాల్గొన్నారు. – కాచిగూడ, డిసెంబర్ 12

# ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి




అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

**● ఎమ్మెల్యే ముఠా గోపాల్**

చిక్కడపల్లి, డిసెంబర్12 : ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్‌గుప్త, అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, శ్రీనివాస్, తొడుపునూరి రవీందర్, కోశాధికారి సీహెచ్‌శ్రీనివాస్, బాలకుమార్, రవీందర్‌గుప్త, పల్లెర్ల రమేశ్, భిక్షపతి, కేవీ ప్రసాద్, పల్లెర్ల రాజయ్య, నీలా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపునకు చర్యలు చేపట్టాలి

కాచిగూడ, డిసెంబర్ 12: తెలంగాణలో వచ్చే నెలలో జరుగనున్న గ్రామ పంచాయతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపునకు తక్షణమే చర్యలు చేపట్టాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. రానున్న గ్రామ పంచాయతి ఎన్నికలకు నూతన రిజర్వేన్ల విధానాన్ని అమలు చేయాలని కోరారు. తెలంగాణ జిల్లాల బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CUM ASSISTANT SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT. AT: KUKATPALLY
I.A.No.1796 OF 2023
IN
O.S. NO. 31 OF 2021
BETWEEN:-
M/s. K J L POULTRIES PVT. LTD.
Rep. by its Sales Manager
Sri N. Siva Krishna, S/o. N. Siva Shankara Rao
O/o. At Galton Center, Plot No. 11, Shilipi Valley, Hitech City, Madhapur, Hyderabad, T.S.- 81.
... Plaintiff
AND
1. M/s. Kanakadurga Poultry
2. P.Muraligoud, Managing Partner of M/s. Kanakadurga Poultry
3. N.Madhu, Managing Partner of M/s. Kanakadurga Poultry
All the above defendants are having their office at # 1-9-180/1/A, Parsigutta Road, Ramnagar, Hyderabad, Telangana
... Defendants No. 1, 2 & 3
To
1. M/s. Kanakadurga Poultry Rep. by its Managing Partners # 1-9-180/1/A, Parsigutta Road, Ramnagar Hyderabad, Telangana
...Defendants No. 1
Please take notice in the above suit filed for recovery of amount of Rs. 6, 23, 340/- against you and 2 others. The Plaintiff filed the above I.A. for substitute service to you i.e. Defendant No., for your appearance personally or duly instructed counsel on 27/12/2023 at 10:30 A.M. before the Hon'ble Court. On your failure to appear on the said date you will be set exparte and the matter will be decided as per the law.
(By Order of the HON'BLE SENIOR CIVIL JUDGE CUM ASSISTANT SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY)
Sd/- A.V.V.BADRINARAYANA, A.S.MEENAKSHI, A.PREETHAM NAG
Advocates, Flat No.303, Sai Padma Ratna Apartment, Kalyan Nagar, Venture-III, Hyderabad-18. Cell: 9394813379.

## ఈకేవైసీలో పేర్లు నమోదు చేయించుకోండి

అంబర్‌పేట, డిసెంబర్ 12 : అంబర్‌పేట సర్కిల్ సహాయ పౌరసరఫరాల కార్యాలయం పరిధిలో రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీలో పేర్లు నమోదు చేయించుకోవాలని సర్కిల్–6 ఏఎస్ఓ డి. దీప్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె మాట్లాడారు. అంబర్‌పేట, ముషీరాబాద్, ఖైరతాబాద్ నియోజకవర్గాల పరిధిలో రేషన్‌కార్డులు ఉన్న కుటుంబాల్లోని సభ్యులంతా చౌకదారుల దుకాణాల్లోని డీలర్లను సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. తమ సర్కిల్ పరిధిలోని ఈకేవైసీ ప్రక్రియ 62.88 శాతం పూర్తైనట్లు ఆమె తెలిపారు.

## కేసీఆర్ కోలుకోవాలని పూజలు

కవాడిగూడ, డిసెంబర్ 12 : మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ మంగళవారం తెలంగాణ అడ్వకేట్ జే ఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శ్రీ భవానీశంకర్ దేవాలయంలో మహిళలు హోమం, అభిషేకం నిర్వహించారు. ఇంగ్లిష్ యునియన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి. స్వర్ణలత, భవానీశంకర్ దేవాలయం కార్యనిర్వహణాధికారి బి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాజీ సీఎం కేసీఆర్ కోలుకోవాలని పూజలు నిర్వహిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి, మహిళలు

## అలరించిన సినీ సంగీత విభావరి




సుస్వర వాహిని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగానసభలో స్వరాభిషేకం పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురినీ విశేషంగా అలరించింది. గాయనీగాయకులు ఆలపించిన మధుర గీతాలు రంజింప చేశాయి. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావును వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ఘనంగా సత్కరించారు. సత్యనారాయణ, దైవజ్ఞశర్మ, శశిబాల, షేక్ అమీన్‌పాష తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, డిసెంబర్ 12

## బస్సులు పెంచాలి..

కవాడిగూడ, డిసెంబర్ 12: కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఆర్టీసీ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తున్నాయని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. మంగళవారం భోలక్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్‌లు, ఉబెర్, ఓలా, రాపిడో ద్వారా ఉపాధి పొందుతున్న నిరుద్యోగులు ఉపాధి కరువై ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తోనే నగర ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారని ఆయన అన్నారు.

## పెండింగ్ పనులు పూర్తిచేయాలి



గాంధీనగర్ డివిజన్ పరిధిలోని సీవరేజీ, మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని కోరుతూ గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని మంగళవారం జలమండలి ఎం.డి. దానకిశోర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పదించారని అన్నారు. వినయ్ కుమార్ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, డిసెంబర్ 12

IN THE COURT OF THE XI ADDL DISTRICT JUDGE-CUM-MACT, RANGA REDDY DISTRICT AT: HYDERABAD
O.P. NO. 662 OF 2021
Between:
Sribhashyam Ranga Chary & another
...Petitioners
And
Gaddam Ramesh & others
... Respondents
To
1. Gaddam Ramesh, S/o. Krishna Murthy aged about: 34 years, Occ: Pvt. Employee, R/o. H.No.2-3-647/1/7, Premnagar, Amberpet, Hyderabad
3. The Shraddha Concept Pre School, M.S. Rep. by A.Krishnaveni W/o. not Known, Aged about major, R/o. H.No.8-3-214/54/1, G4, Madhuranagar, Hyderabad
The above O.P. is filed against you U/S 166 of M.V.Act seeking compensation. The above O.P. is posted for your appearance to 21-12-2023.
Take notice and make it convenient to appear before the above court on 21-12-2023 at 10-30AM either in person or through Advocate, failing which the case will be proceeded as per law.
Sd/- B.Panduranga Reddy, Advocate
Counsel for petitioners
Flat No. 201, H.No. 9-6-115 & 126, Mookambika Residency, Road No.5, Durga Bhavani Nagar, Champapet, Hyderabad - 500059. Cell:9848067054